www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – I

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: **i)** మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల్లో మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I. స్వీయరచన** **30 మార్కులు**

**అ) కింది ప్రశ్నలకు అయిదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.** $4 \times 3 = 12$

**1.** ఎలాంటి పనులు చేస్తే చెరగని త్యాగం ఒక పేరవుతుంది?

**2.** చదువుకోవడం వల్ల సమాజం ఎలా చైతన్యవంతమవుతుంది?

**3.** పాకాల యశోదారెడ్డి రచనలు గురించి రాయండి.

**4.** నగరానికి వలస వెళ్లడానికి కారణాలేమై ఉంటాయి. తెలపండి.

**ఆ) కిందివాటిలో ప్రతిభాగం నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.** $3 \times 6 = 18$

**5.** 'దానశీలం' పాఠం ఆధారంగా నేటి కాలానికి దానగుణం ఉన్నవారి అవసరాన్ని వివరించండి.

**లేదా**

అప్పటి కాలానికి, ఇప్పటి కాలానికి 'భిక్ష'లో వచ్చిన మార్పులను విశ్లేషించండి.

**6.** గోల్కొండ పాదుషాలు 'తెలుగు భాషా సేవకులు' - వివరించండి.

**లేదా**

'ఎవరి భాష వాళ్లకు పసందుగా ఉంటుంది' - వివరించండి.

**7.** శ్రీరాముడు శివధనుస్సును విరిచిన విధానాన్ని తెలియజేయండి.

**లేదా**

వాలి, సుగ్రీవుల మధ్య వైరానికి ఉన్న కారణాలను రాయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | గరిష్ఠ మార్కులు: 10

## II. పదజాలం $16 \times \frac{1}{2} = 8$

అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి.

8. వీరేశం సైకిల్‌పై వెళుతూ కర్దమంపై పడ్డాడు. 'కర్దమం' పదానికి అర్థం ( )
అ) నీళ్లు ఆ) గడ్డి ఇ) బురద ఈ) పేడ

9. ఆకాశంలో 'సౌదామిని' బాగుంది. 'సౌదామిని' అంటే- ( )
అ) సూర్యుడు ఆ) మెరుపు ఇ) చంద్రుడు ఈ) మేఘాలు

10. పందెం, కూలి, వెల అనే నానార్థాలకు సమాన అర్థం ఇచ్చే పదం గుర్తించండి. ( )
అ) ఫణం ఆ) స్కందం ఇ) కులం ఈ) అంబరం

11. గురువు పదానికి నానార్థాలు ( )
అ) ఉపాధ్యాయుడు, బంగారం, తండ్రి ఆ) బృహస్పతి, తండ్రి, ఉపాధ్యాయుడు
ఇ) తండ్రి, ఆకాశం, భూమి ఈ) ఏదీకాదు

12. 'జలధి' పదానికి పర్యాయపదాలు- ( )
అ) వాగు, నీరు ఆ) వార్ధి, సముద్రం ఇ) అల, కెరటం ఈ) నది, కెరటం

13. రుద్రమదేవి 'భండనము'లో గెలిచింది. 'భండనము'నకు పర్యాయపదాలు ( )
అ) చదరంగం, కత్తిసాము ఆ) యుద్ధం, రుణం ఇ) రణం, చదరంగం ఈ) అన్నీ

14. 'వేదండము' పదానికి పర్యాయపదాలు ( )
అ) దండ, పూలు ఆ) ఏనుగు, కరి ఇ) కరి, దండ ఈ) కరి, పూలు

15. 'వర్షం' పదానికి నానార్థాలు గుర్తించండి. ( )
అ) వాన, వాగు, వరి ఆ) వాన, నీరు, జల్లు ఇ) వాన, సంవత్సరం, దేశం ఈ) ప్రళయం, వాగు, వాన

16. 'వంశం, జాతి, శరీరం' పదాలకు సరిపోయే నానార్థ పదాలు గుర్తించండి. ( )
అ) కులం ఆ) వీడు ఇ) హరి ఈ) అంబరం

17. 'త్యాగం' అనే పదానికి పర్యాయ పదాలు గుర్తించండి. ( )
అ) బలి, సమర్పించడం ఆ) ఈవి, ఈగి ఇ) పూర్తిగా, మొత్తంగా ఈ) ఏదీకాదు

18. 'మరాళం' అంటే అర్థం ఏమిటి? ( )
అ) కాకి ఆ) హంస ఇ) నెమలి ఈ) కోకిల

19. 'అజ్ఞాన అంధకారాన్ని తొలగించేవాడు' అనే వ్యుత్పత్తికి సమానమైన పదం ఏది? ( )
అ) సూర్యుడు ఆ) చంద్రుడు ఇ) గురువు ఈ) ఇంద్రుడు

20. 'మూడు అడుగులచే ముల్లోకములను కొలిచినవాడు' అనే వ్యుత్పత్తికి సమానమైన పదం ఏది? ( )
అ) విశ్వంభరుడు ఆ) నీరజభవుడు ఇ) త్రివిక్రముడు ఈ) పారాశర్యుడు

21. 'ఆధారం' పదానికి వికృతి పదం గుర్తించండి. ( )
అ) ఆదరు ఆ) ఆదరవు ఇ) ఆదరణె ఈ) ఆదరనం

www.eenadupratibha.net

**22.** మంజీర నీటి పరవళ్లు 'అచ్చెరువు' గొల్పుతాయి. 'అచ్చెరువు'కు ప్రకృతి పదం- ( )

అ) ఆశ్చర్యం ఆ) అద్భుతం ఇ) ఆచరణ ఈ) ఏదీకాదు

**23.** 'మృత్యువు' పదానికి వికృతి పదం? ( )

అ) మృత్యు ఆ) మిత్తి ఇ) మృత్తె ఈ) ముత్తువు

**ఆ) కింది పదాలకు సొంతవాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

అ) హోరు ఆ) పసందు

## పార్టు – B

## సమాధానాలు

8–ఇ; 9–ఆ; 10–అ; 11–ఆ; 12–ఆ; 13–ఆ; 14–ఆ; 15–ఇ; 16–అ; 17–ఆ; 18–ఆ; 19–ఇ; 20–ఇ; 21–ఆ; 22–అ; 23–ఆ.

అ) **హోరు:** ఆకాశంలో ఉరుముల హోరుకు పశువులు భయపడి పారిపోయాయి

ఆ) **పసందు:** పసందైన మాటలు సంతోషానిస్తాయి

**రచయిత: జి. అంజాగౌడ్**